# India to assume Chairmanship of Wassenaar Arrangement

December 01, 2022

# వాసెనార్ అరేంజ్‌మెంట్ చైర్మన్ హోదాను చేపట్టనున్న భారత్

డిసెంబర్ 01, 2022

ఏడాది కాలవ్యవధికి సంబంధించి వాసెనార్ అరేంజ్‌మెంట్ (డబ్ల్యూఏ) ప్లీనరీ చైర్మన్ బాధ్యతలను భారత్ 2023 జనవరి 01న చేపట్టనుంది. వియెన్నాలో 2022 నవంబర్ 30 - డిసెంబర్ 1 మధ్య జరిగిన 26వ వార్షిక డబ్ల్యూఏ ప్లీనరీ సందర్భంగా చైర్మన్‌షిప్‌ను వియెన్నాలోని అంతర్జాతీయ సంస్థలకు, ఐక్యరాజ్యసమితికి శాశ్వత ప్రతినిధి, రాయబారి అయిన దౌత్యవేత్త జైదీప్ మజుందార్‌కి ఐర్లాండ్ దౌత్యవేత్త ఓయిన్ ఓ'లియరీకి అందజేశారు.

42వ భాగస్వామ్య దేశంగా 2017 డిసెంబర్ 08న వాసెనార్ అరేంజ్‌మెంట్ (డబ్ల్యూఏ)లో భారత్ చేరింది. డబ్ల్యూఏ అనేది బహుళపక్ష ఎగుమతుల నియంత్రణ వ్యవస్థ. ఇది సంప్రదాయ ఆయుధాలు మరియు ద్వంద్వ వినియోగ ఉత్పత్తులు మరియు సాంకేతికతల బదలాయింపుపై తరచూ సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా అటువంటి వాటి బదలాయింపులపై మరింత పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు, అస్థిరపరిచే పరిస్థితులను నివారించేందుకు కృషి చేస్తోంది. డబ్ల్యూఏ ప్లీనరీ అనేది ఏకాభిప్రాయం ఆధారంగా పనిచేసే అరేంజ్‌మెంట్ యొక్క నిర్ణయాత్మక సంస్థ. డబ్ల్యూఏకి సారథ్యం వహించనున్న నేపథ్యంలో ప్రాంతీయ మరియు అంతర్జాతీయ భద్రత మరియు స్థిరత్వానికి దోహదపడాలన్న డబ్ల్యూఏ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్లేలా ఇతర సభ్య దేశాలతో కలిసి పనిచేసేందుకు భారత్ సిద్ధంగాను, కట్టుబడి ఉంది.

**న్యూఢిల్లీ**

**డిసెంబర్ 01, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.